మీ డబ్బులు మాకొద్దు బాబోయ్!

● కాలేజీల యాజమాన్యాలతో జేఎన్‌టీయూ ఎఫ్‌ఎఫ్‌సీ అధికారులు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ కాలేజీల్లో ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ(ఎఫ్ఎఫ్‌సీ) తనిఖీల వ్యవహారం కొత్తమలుపు తిరిగింది. మొన్నటి వరకు తనిఖీల కోసం ప్రైవేట్ కాలేజీలకు వెళ్లిన కొందరు జేఎన్‌టీయూ అధికారులు పెద్దమొత్తంలో ముడుపులు డిమాండ్ చేశారు. తాజాగా "మీ డబ్బులు మాకొద్దు బాబోయ్" అంటూ.. ఆయా కాలేజీల యాజమాన్యాలకు ఓ నమస్కారం పెట్టి వెనుదిరుగుతున్నారు. ఈ మార్పు చూసి జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. తనిఖీల సమయంలో సొమ్ము తీసుకోకుండా నిలువరించిన జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు అఫిలియేషన్ ఇచ్చేటప్పుడు కూడా ఇదే పద్ధతిని పాటిస్తారో, లేదోనని కాలేజీల యాజమాన్యాలు సందేహం వ్యక్తం చేస్తున్నాయి. కాగా, తనిఖీ అధికారులపై ఎన్నికల అధికారులు కూడా నిఘా పెట్టారు.

పాస్టర్ గదిలో చోరీ

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): సొంతింటికి వెళ్లి వచ్చేలోగా పాస్టర్ గదిలో చోరీ జరిగింది. కార్మికనగర్‌లో పాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.సాల్మన్ ఈనెల 19న మోతీనగర్‌లోని సొంతింటికి వెళ్లి 21వ తేదీ వచ్చాడు. తన గది తలుపు తెరిచి ఉండడంతో పాటు తన ప్రత్యేక బాక్స్ కనిపించలేదు. దానిలోని రూ. 50 వేలు నగదు, క్రెడిట్ కార్డులు, ఆర్‌సీ, మ్యారేజ్ రిజిస్ట్రేషన్ బుక్, విలువైన డాక్యుమెంట్లు ఉన్నాయి. సాల్మన్ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదంలో కిందపడిన వ్యక్తి వాహనం మాయం

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు కిందపడ్డ వ్యక్తి ఆస్పత్రికి వెళ్లగా అతడి వాహనం మాయమైన ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. అల్లాపూర్‌కు చెందిన జలీబుద్దీన్ ఈనెల 17న తన త్రిచక్రవాహనం(దివ్యాంగుల వాహనం)పై వస్తూ మధురానగర్ సమీపంలోని ప్రధాన రహదారిపై పడ్డాడు. ఈ ఘటనలో గాయాలు కావడంతో అతడి కుమారుడు మహ్మద్ అలీ వచ్చి తండ్రిని ఆస్పత్రికి తరలించి వచ్చి చూడగా వాహనం లేదు. మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వాష్‌రూమ్‌కు వెళ్లొచ్చేలోపు బ్యాగు..

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): వాష్‌రూమ్‌కు వెళ్లొచ్చేలోప మహిళ బ్యాగు మాయమైన ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. అమీర్‌పేటలోని ఓ ఆఫీసులో విధులు నిర్వహించే కేఎస్‌వీఎల్ హారిక ఈ నెల 22న సాయంత్రం 5.05గంటలకు తన సీటులో నుంచి వాష్‌రూమ్‌కి వెళ్లొచ్చేసరికి బ్యాగు కనిపించలేదు. దానిలో రూ. 3వేలు నగదు, 4 గోల్డ్ రింగ్‌లు, డెబిట్ కార్డు, ఆఫీసు డాక్యుమెంట్లు, వెండి పట్టాలు, ఉన్నట్టు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అమ్మాయి కనిపించడం లేదని ఫిర్యాదు

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పెళ్లి చేసుకోబోయే అమ్మాయి కనిపించడంలేదని ఓ వైద్యుడు మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... కార్మికనగర్‌లో నివాసముండే అన్షుకుమార్ మాదాపూర్‌లో ఫిజియోథెరపీ వైద్యుడు. వరంగల్‌కు చెందిన మహిళ ఫిజియోథెరపిస్ట్‌తో ఏడేళ్లుగా ప్రేమలో ఉన్నాడు. ఈ నెల 26వ తేదీ ఇద్దరూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ నెల 22న యథావిధిగా విధులకు వెళ్లాడు. విధులు ముగించుకుని ఇద్దరికీ స్నేహితురాలైన రోజా అనే మహిళతో కలిసి రూమ్‌కు వచ్చాడు. అక్కడ ఉండాల్సిన కాబోయే భార్య కనిపించలేదు. అన్షుకుమార్ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మ్యాన్‌హోల్‌లో శిశువు మృతదేహం

బంజారాహిల్స్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): మ్యాన్‌హోల్‌లో మగ శిశువు మృతదేహం లభ్యమైంది. బంజారాహిల్స్ వెంకటేశ్వర్‌నగర్ బస్తీలోని మ్యాన్‌హోల్‌లో డ్రైనేజీ ఓవర్ ఫ్లో అవుతుందని మంగళవారం జలమండలి అధికారులకు సమాచారం వచ్చింది. మధ్యాహ్నం సమయంలో డ్రైనేజీ మ్యాన్ హోల్‌ను క్లీన్ చేస్తున్న సిబ్బందికి నెలలు నిండిన మగ శిశువు మృత దేహం కనిపించింది. వెంటనే సిబ్బంది ఆ శిశువు మృత దేహాన్ని బయటకు తీసి బంజారాహిల్స్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. మ్యాన్‌హోల్‌లో శిశువు మృత దేహం ఎలా వచ్చిందనే దానిపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

తిరుమల ఘాట్‌లో ఆగిన కారును ఢీకొన్న బస్సు

● స్వల్పగాయాలతో బయటపడిన హైదరాబాద్ భక్తులు




ప్రమాదానికి గురైన కారు, కారును ఢీకొన్న బస్సు

తిరుమల, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): తిరుమల ఘాట్‌రోడ్డులో ఆగి ఉన్న కారును ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. హైదరాబాద్‌కు చెందిన ఓ కుటుంబం కారు(ఏపీ 39 డీజే 2708)లో మంగళవారం మధ్యాహ్నం అలిపిరి వద్ద తనిఖీలు పూర్తి కాగానే తిరుమలకు బయలుదేరారు. వినాయక ఆలయం దాటిన తర్వాత ఓ మలుపు వద్ద సాంకేతిక సమస్యతో కారు నిలిచిపోయింది. ఆ సమయంలోనే వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు(ఏపీ 03 జెడ్ 0187) కారును ఢీకొంది. దీంతో కారు రోడ్డుపై నుంచి ముందుకు దూసుకువెళ్లింది. కారులోని ఆరుగురు భక్తులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కారు వెనక భాగం ధ్వంసమైంది. మరోవైపు ఆర్టీసీ బస్సు ముందు అద్దం పగిలిపోవడంతోపాటు ముందుభాగం స్వల్పంగా దెబ్బతిన్నది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోహీర్‌లో నగరవాసి దారుణహత్య

కోహీర్ ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి జిల్లా మండల కేంద్రం కోహీర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద జగద్గిరిగుట్ట, కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన షేక్ అన్వర్‌అలీ(30) సోమవారం రాత్రి దారుణహత్యకు గురయ్యాడు. కోహీర్ పోలీసుల ప్రాథమిక సమాచారం మేరకు.. కోహీర్ మండలంలోని రాజనెల్లి గ్రామానికి చెందిన ముస్తకీమ్, గురుజువాడ గ్రామానికి చెందిన మహ్మద్ కైఫ్‌లు హైదరాబాద్ ఉండే అన్వర్‌అలీ వద్ద ఆటోను అద్దెకు తీసుకొని నడుపుతుంటారు. అయితే అన్వర్‌అలీకి ఇవ్వాల్సిన ఆటో అద్దె డబ్బులు ఇవ్వకుండా ముస్తకీమ్, మహ్మద్ కైఫ్‌లు హైదరాబాదు నుంచి తమ స్వగ్రామాలకు వచ్చారు. తనకు అద్దె డబ్బులు ఇవ్వాలని అన్వర్‌అలీ తరుచు ఫోన్ చేస్తూ ఒత్తిడి చేయడంతో అన్వర్‌అలీని ఎలాగైనా హత్య చేయాలని ముస్తకీమ్, మహ్మద్‌కైఫ్‌లు భావించారు. సోమవారం మధ్యాహ్నం అన్వర్‌అలీ డబ్బుల కోసం ఫోన్ చేయడంతో డబ్బులు ఇస్తామని చెప్పి అతడిని కోహీర్‌కు రమ్మన్నారు. దీంతో అతడు సోమవారం రాత్రి 12 గంటల ప్రాంతంలో కోహీర్‌కు వచ్చాడు. వీరు ముగ్గురు కలిసి కోహీర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనుక భాగంలో మద్యం సేవించారు. అక్కడ మద్యం సేవించిన తర్వాత డబ్బుల విషయమై వీరి మధ్య గొడవ జరిగింది. తమ వెంట తెచ్చుకున్న కత్తితో అన్వర్‌అలీపై దాడి చేశారు. ఈ దాడిలో మొదట ముస్తకీమ్ చాతిపై కత్తి ఘాటు పడింది. దీంతో ముస్తకిం, మహమ్మద్ కైఫ్‌లు ప్రతిఘటించి అదే కత్తితో అన్వర్‌అలీపై దాడి చేశారు. దీంతో అన్వర్‌అలీ అక్కడికక్కడే మృతి చెందాడు. చనిపోయాడని వీరిద్దరూ నిర్ధారించుకొని కోహీర్ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయారు. మంగళవారం ఉదయం ఈ విషయం తెలుసుకున్న జహీరాబాద్ సీఐ రవి సంఘటన స్థలానికి చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా వీరు ముగ్గురు కలిసి దొంగతనాలు చేసినట్లు పోలీసులు తెలిపారు. అన్వర్‌అలీపైన నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్‌లో 11 చోరీ కేసులు కూడా ఉన్నట్లు తెలిపారు. ముస్తకీమ్, మహ్మద్ కైఫ్‌లు కూడా పలు దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు.

కేసును తప్పు దోవ పట్టించిన ఎస్ఐ సస్పెన్షన్!



గాజులరామారం, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): ఓ హత్య కేసును ఆత్మహత్య గా చిత్రీకరించడానికి ప్రయత్నించిన ఓ ఎస్సైను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశా రు. జనవరిలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం పోలీస్‌స్టేషను పరిధిలోని ఓ గుడి పక్కన నిర్మానుష ప్రాంతంలో ఓ గుర్తు తెలియని మహిళ హత్యకు గురయింది. ఆ ఘటనపై గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని గుర్తించినట్లుగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు ధర్యాప్తు చేపట్టారు. అయితే సూరారం స్టేషనులో అడ్మిన్ ఎస్సైగా ఉన్న నారాయణసింగ్ ఈ కేసును ఆత్మహత్యగా చిత్రీకరించడానికి ప్రయత్నం చేయడంతో ఉన్నతాధికారులు ఆయనను సస్పెన్షన్ వేటు వేశారు.



ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి వద్ద ఉన్న ఆలయంలో ఆంజనేయస్వామిని దర్శించుకుంటున్న సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్



సనత్‌నగర్‌లో ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



ఫిలింనగర్ దుర్గాభవానీ నగర్‌లో జరిగిన పూజలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయారెడ్డి



ఉదయనగర్‌లో జరిగిన అన్నదాన కార్యక్రమంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

జై హనుమాన్..

● ఘనంగా హనుమాన్ జయంతి
● కిక్కిరిసిన ఆలయాలు
● పూజలు నిర్వహించిన ప్రజా ప్రతినిధులు, భక్తులు

ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, సనత్‌నగర్ నియోజకవర్గాల్లో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పలు ఆలయాల్లో ఆంజనేయస్వామికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానం, శోభాయాత్రలతో ఆధ్యాత్మిక వాతావరణ నెలకొంది. భక్తులు జై శ్రీరామ్.. జై హనుమాన్ అంటూ నినాదాలు చేశారు. వీధులన్నీ కాషాయమయంగా మారాయి.



బల్కంపేట బీకేగూడ వార్డు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వీర హనుమాన్ భారీ ఫ్లెక్సీకి పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు కరుణాకర్‌రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, సురేందర్ సింగ్, మోత్కుపల్లి రమేష్, నర్సింహ, శ్రీనివాస్, ఆకుల రాజు
- అమీర్‌పేట, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి)



రాజ్‌నగర్‌లో ప్రత్యేక అలంకరణలో పూజలందుకుంటున్న హనుమంతుడు

బంజారాహిల్స్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్ నెంబర్ వన్ ఎల్వీప్రసాద్ కంటి ఆస్పత్రి పక్కన ఉన్న హనుమాన్ ఆలయంలో సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ పూజలు నిర్వహించారు. ఫిలింనగర్ దుర్గాభవానీ నగర్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయారెడ్డి పూజల్లో పాల్గొన్నారు. పంజగుట్ట ప్రతాప్‌నగర్‌లో టీఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షుడు నల్లశివ మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం బస్తీలో పెద్ద ఎత్తున హనుమాన్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో జబర్దస్త్, సినీ నటుడు నవీన్, కార్మిక శాఖ మాజీ చైర్మన్ నాగభూషణం, వికాస్, శ్రీకాంత్, వనం శ్రీనివాస్, అశ్విని, సురేష్, సంతోష్, శివ, జంగమ్మ, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఎర్రగడ్డలో రథయాత్రలో హనుమాన్ విగ్రహం

సనత్‌నగర్: సనత్‌నగర్ నియోజకవర్గం అశోకా కాలనీలోని వీర హనుమాన్‌తో పాటు పలు ఆలయాల్లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొలను బాల్‌రెడ్డి, నిర్వాహకులు రాజీవ్ సింగ్, నాయకులు షౌకత్, సంజీవ్ సింగ్, అక్షయ్, శివశంకర్ తదితరులు ఉన్నారు.

ఎర్రగడ్డ: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎర్రగడ్డ హనుమంతుడి విగ్రహంతో రథయాత్ర నిర్వహించారు. పలు ప్రాంతాలలో మజ్జిగ పానీయాలు, షర్బతులు పంపిణీ చేశారు. విజయలక్ష్మి ఆలయంలో హనుమాన్ చాలీసా, హోమం కార్యక్రమాలు చేపట్టారు. హేమవతి నగర్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ కోశాధికారి దూడల రవిగౌడ్, కమిటీ సభ్యులు, నాయకులు కడపన గోపాల్‌రెడ్డి, ఐలయ్య యాదవ్, నాగేందర్‌గౌడ్, సురేందర్, ప్రణయ్, డి.మధు గౌడ్ పాల్గొన్నారు.

యూసుఫ్‌గూడ: రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మశంకర్‌నగర్, ఎస్పీఆర్‌హిల్స్‌లోని పలు అంజనేయస్వామి ఆలయాల్లో స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బల్కంపేట ప్రశాంత్‌నగర్‌లోని వీర హనుమాన్ వ్యాయామశాలలో నిర్వాహకుడు రాజేశ్వర్‌తో కలిసి ఆంజనేయస్వామిని దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకులు హన్మంతరావు, నర్సింహ, శ్రీనివాస్, బలరాం, మోహన్, సాయినాథ్ తదితరులు
- అమీర్‌పేట, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి)

ఖైరతాబాద్: ఖైరతాబాద్ గ్రంథాలయ చౌరస్తాలో భజరంగ్ భక్త బృందం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ విజయారెడ్డితో పాటు టీఎన్‌జీవో కార్యదర్శి చందు తదితరులు పూజలు చేశారు. భక్తులకు పానకం, మజ్జిగ పంపిణీ చేశారు. శాఖాగ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో భూషెట్టి నాగరాజు, మిత్ర బృందం అన్నదానం నిర్వహించారు. రాజ్‌నగర్ దేవాలయం, హనుమాన్ వ్యాయామశాల ఆలయాల్లో సాయంత్రం పల్లకీ సేవ చేపట్టారు.



బేగంపేటలోని హనుమాన్ ఆలయంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో బీజేపీ నేత మర్రి పురురవారెడ్డి
- బేగంపేట, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి)



శాఖాగ్రౌండ్‌లో స్వామివారిని దర్శించుకుంటున్న నిర్వాహకుడు నాగరాజు, కిశోర్ తదితరులు



ప్రతాప్‌నగర్‌లో అన్నదాన కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు నల్ల శివ



హేమవతి నగర్‌లోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు రవిగౌడ్ తదితరులు



ఎస్పీఆర్ హిల్స్‌లోని అభయాంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

గుడికెళ్లాలంటే మురుగులో కాలేయాల్సిందే



కృష్ణానగర్ హనుమాన్ ఆలయం వద్ద మురుగులో నుంచి వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్న ప్రజలు



యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం భక్తితో స్వామివారికి పూజలు చేద్దామని గుడికి వెళ్తే... ఆలయం లోపలికి వెళ్లాలంటే మురుగులో నడుచుకుంటూ వెళ్లాల్సిందే. దుర్వాసన వచ్చే మురుగులోనే అడువేయాల్సిన పరిస్థితి నెలకొంది. కృష్ణనగర్‌లోని భ్రమరాంబికా మల్లికార్జున హనుమాన్ దేవాలయం వద్ద పరిస్థితి ఇది. ఇక్కడున్న మ్యాన్‌హోల్ పొంగి దేవాలయం చుట్టూ పారుతోంది. పక్కనే ఉన్న సాయిసరస్వతి విద్యానికేతన్ స్కూల్ ఎదుట కూడా మురుగు పారుతూ చిన్నారులు పాఠశాలలోకి వెళ్లాలంటే నానా తంటాలు పడాల్సి వచ్చింది. ఇంత జరుగుతున్నా జలమండలి సిబ్బంది మరమ్మతులు చేపట్టడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

మాగంటిపై దానం వ్యాఖ్యలను ఖండిస్తున్నాం



మాట్లాడుతున్న కార్పొరేటర్ దేదీప్య

వెంగళరావునగర్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్‌పై ఖైరతాబాద్ ఎమ్మెల్యే, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య అన్నారు. ఇప్పటికైనా ఆయన తన మాటలను వెనక్కు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. మంగళవారం మధురానగర్ కాలనీలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి ఆమె మాట్లాడారు. ఇప్పటికే సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో దానం నాగేందర్ రౌడీలతో కలిసి సన్మానం చేయించుకుంటూ మాగంటి గోపీనాథ్ రౌడీయిజం చేస్తున్నారని, రౌడీలను పెంచి పోషిస్తున్నారని విమర్శించడం తగదన్నారు. మహిళల మనోభావాలు దెబ్బతినేలా ప్లాస్టిక్ డబ్బాలను తీసుకుని ఓట్లేయొద్దని చెబుతూ వారిని తీవ్రంగా అవమానించారన్నారు. తమ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు శారద, సుజాత, లక్ష్మి, వాణి, కుమారి, విజయ్ కుమార్, పవన్ ముదిరాజ్, కిట్టు, తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్‌లో ఆకార్డియన్ టెక్నాలజీస్ కార్యాలయం

రవీంద్రభారతి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): యూకెకు చెందిన ప్రముఖ సంస్థ ఆకార్డియన్ టెక్నాలజీస్ కార్యాలయాన్ని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు హైటెక్‌సిటీలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబుకు సంస్థ చేస్తున్న కార్యక్రమాల గురించి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రభల శ్రీనివాస్ వివరించారు. ఇప్పటికే 80 మంది సిబ్బందితో ఎంతోమందికి తమ సేవలు అందుబాటులో ఉన్నాయని, భవిష్యత్తులో మరో 100మంది సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కామరాజు నరేంద్రకుమార్, ప్రదీప్‌కుమార్, హర్కార శ్రీనివాస్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

వయోధికులకు ఉగాది పురస్కారాలు

సనత్‌నగర్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): మోడల్ కాలనీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వయోధికులకు ఉగాది పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అసోసియేషన్ కార్యదర్శి, జేఎస్‌టీ శాయి ఆధ్వర్యంలో కమ్యూనిటీహాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ రంగాల్లో సేవలందించిన 80 ఏళ్లపైబడిన వారికి ఉగాది పురస్కారాలతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి, సారిపల్లి కొండల్‌రావు, రచయిత్రి ఇనుగంటి లావణ్య, కొత్తపల్లి మధుసూదన్ రావు, ఆర్‌సీ కుమార్, డి.పార్థసారధి, అనంతరెడ్డి, జె. ప్రసాద్, వైకేడీ ప్రసాద్, నాగమణి, రాజేశ్వరి, మాలిని, జానకి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి పరుచూరి రఘుబాబు స్మారక నాటక పోటీలు

రవీంద్రభారతి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పరుచూరి రఘుబాబు స్మారక 34వ జాతీయస్థాయి నాటక, నాటికల పోటీలు ఈ నెల 25 నుంచి 27 వరకు రవీంద్రభారతిలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తొలిరోజు రాత(నాటిక),జేబు చెప్పిన ఉసులు, రైతే రాజు, బూడిద, నాటికలు ప్రదర్శించనున్నారు. రెండో రోజు విజ్ఞాన భారతం, అమృత హస్తం, భూగోళం, దారణం నాటికలు, మూడో రోజు జైజవాన్, జైకిసాన్, అనూహ్యం, కపిరాజు, కాపలా, నిశ్శబ్దమానీ ఖరీదెంత నాటికలను ప్రదర్శించనున్నారు. ఈనాటకోత్సవాలకు ప్రముఖనటుడు మురళీమోహన్, ఆర్.నారాయణమూర్తి, బి.గోపాల్, జీవితరాజశేఖర్, యండమూరి వీరేంద్రనాథ్, వి.ఎన్.ఆదిత్య, పాల్గొంటారని పరుచూరి సోదరులు ఓ ప్రకటనలో తెలిపారు.

'శ్మశానవాటికను సవ్యంగా నిర్వహించాలి'

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): బోరబండ సైట్-3 లోని శ్మశాన వాటికలో పని చేసే బేగరీల విషయంలో ఎస్సీలు అందరూ కలిసి కమిటీ వేసుకొని సవ్యంగా నిర్వహించుకోవాలని, అవకతవకలు జరగకుండా కుండా చూడాలని పీజేఆర్ ఎస్పీఆర్ హిల్స్ కమిటీ అధ్యక్షుడు వి.యాదయ్య అన్నారు. ఎస్పీఆర్ హిల్స్ పీజేఆర్ ఆలయం వద్ద కమిటీ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బొందలగడ్డలో స్థలం తక్కువ ఉన్నందున సమాధుల నిర్మాణానికి అనుమతి లేదన్నారు. కమిటీ పెద్దలమని చెప్పుకొనే కొందరు డబ్బులు తీసుకుని స్థానికేతరులకు సంబంధించిన సమాధులను ఇక్కడ నిర్మిస్తున్నారని విమర్శించారు. ఎస్సీలు కమిటీ వేసుకొని సవ్యంగా నిర్వహణ చేసుకుంటే పూర్తి సహకారం అందిస్తామన్నారు.

రేపటి నుంచి మే 2 వరకు ఓపెన్ స్కూల్ పరీక్షలు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 25 నుంచి మే 2 వరకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టాస్) ఎస్ఎస్‌సీ, ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.రోహిణి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు రెండు విభాగాలకు చెందిన పరీక్షలుంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని ఆమె సూచించారు.

తేదీ	ఇంటర్(ఉదయం)	మధ్యాహ్నం	ఎస్ఎస్‌సీ (ఉదయం)	మధ్యాహ్నం
25-04-2024	తెలుగు/ఉర్దూ/హిందీ	అరబిక్	తెలుగు/కన్నడ/తమిళ్/మరాఠీ	సైకాలజీ
26-04-2024	ఇంగ్లిష్	సోషియాలజీ	ఇంగ్లిష్	ఇండియన్ కల్చర్, హెరిటేజ్
27-04-2024	పొలిటికల్ సైన్స్	కెమిస్ట్రీ/పెయింటింగ్	మ్యాథమెటిక్స్	బిజినెస్ స్టడీస్
29-04-2024	కామర్స్/బిజినెస్ స్టడీస్	ఫిజిక్స్/సైకాలజీ	సైన్స్ అండ్ టెక్నాలజీ	హిందీ
30-04-2024	హిస్టరీ	మ్యాథమెటిక్స్/జాగ్రఫీ	సోషల్ స్టడీస్	ఉర్దూ
01-05-2024	ఎకానామిక్స్/ మాస్‌కమ్యూనికేషన్స్	బయాలజీ/అకౌంటెన్సీ /హోమ్ సైన్స్	ఎకనామిక్స్	హోంసైన్స్
02-05-2024	ఆల్ ఒకేషనల్ సబ్జెక్ట్స్(థియరీ)	========	ఆల్ ఒకేషనల్ సబ్జెక్ట్స్ (థియరీ)	ఆల్ ఒకేషనల్ సబ్జెక్ట్స్ (ప్రాక్టికల్స్)



సికింద్రాబాద్ పార్లమెంట్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న రవికిరణ్ - బేగంపేట, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి)



బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ సంస్కృతి , సాహిత్య తరంగిణి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ డా. కె.పద్మావతి, అధ్యాపకులు వెంకటేశ్వర్లు తదితరులు
-బేగంపేట, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి)


ఆకార్డియన్ టెక్నాలజీస్ ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్‌లో ఆకార్డియన్ టెక్నాలజీస్ కార్యాలయం

● ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

రవీంద్రభారతి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): యూకెకు చెందిన ప్రముఖ సంస్థ ఆకార్డియన్ టెక్నాలజీస్ కార్యాలయాన్ని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు హైటెక్ సిటీలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబుకు సంస్థ చేస్తున్న కార్యక్రమాల గురించి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రభల శ్రీనివాస్ వివరించారు. ఇప్పటికే 80 మంది సిబ్బందితో ఎంతోమందికి తమ సేవలు అందుబాటులో ఉన్నాయని, భవిష్యత్తులో మరో 100 మంది సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కామరాజు నరేంద్రకుమార్, ప్రదీప్‌కుమార్, హర్కార శ్రీనివాస్ పాల్గొన్నారు.


నామినేషన్‌కు ముందు పార్టీ నాయకులతో నివేదిత

తల్లి గీతతో కలిసి బీఆర్‌ఎస్ అభ్యర్థి నివేదిత నామినేషన్ దాఖలు

సికింద్రాబాద్, మారేడుపల్లి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): తండ్రి సాయన్న, చెల్లి లాస్య నందితలకు నివాళులర్పించి, తల్లి గీత వెంటరాగా బీఆర్‌ఎస్ అభ్యర్థి నివేదిత మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. కార్ఖానాలోని తమ నివాసంలో సాయన్న, లాస్య నందిత చిత్రపటాలకు నివేదిత పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తల్లి గీతతో కలిసి సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కార్యాలయానికి వెళ్లారు. కంటోన్మెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.మధుకర్ నాయక్‌కు నామినేషన్ పత్రాలు సమర్పించారు. బీఆర్‌ఎస్ కంటోన్మెంట్ ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, కంటోన్మెంట్ పాలకమండలి మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, మాజీ సభ్యులు కె.పాండుయాదవ్, బి.అనితప్రభాకర్, పి.నళినికిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నివేదిత మాట్లాడుతూ కష్టకాలంలో కేసీఆర్ తమ వెంట నిలిచారని, ప్రజల మద్దతుతోనే తాను ఎన్నికలబరిలో ఉన్నట్టు స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్‌కు అపూర్వ మద్దతు లభిస్తోందని, ఉప ఎన్నికలో విజయం ఖాయమని అన్నారు.


ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న బీజేపీ అభ్యర్థి టి.ఎన్.వంశతిలక్

కంటోన్మెంట్ స్థానానికి మరో ముగ్గురి నామినేషను

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికకు మరో ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఇంతకు ముందు 10మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. తాజాగా మంగళవారం కంటోన్మెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా దివంగత శాసనసభ్యుడు జి.సాయన్న కుమార్తె నివేదిత కంటోన్మెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.మధుకర్ నాయక్‌కు నామినేషన్ పత్రాలు సమర్పించారు. అలాగే బీజేపీ అభ్యర్థి టి.ఎన్.వంశాతిలక్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. స్వతంత్ర్య అభ్యర్థిగా ఇల్లందుల శంకర్ నామినేషన్ సమర్పించారు.

కేసును తప్పు దోవ పట్టించిన ఎస్‌ఐ సస్పెన్షన్


ఎస్సై నారాయణసింగ్


గాజులరామారం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఓ హత్య కేసును ఆత్మహత్యగా చిత్రీకరించడానికి ప్రయత్నించిన ఓ ఎస్సైను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. జనవరిలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం పోలీస్‌స్టేషను పరిధిలోని ఓ గుడి పక్కన నిర్మానుష ప్రాంతంలో ఓ గుర్తు తెలియని మహిళ హత్యకు గురయింది. ఆ ఘటనపై గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని గుర్తించినట్లుగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే సూరారం స్టేషనులో అడ్మిన్ ఎస్సైగా ఉన్న నారాయణసింగ్ ఈ కేసును ఆత్మహత్యగా చిత్రీకరించడానికి ప్రయత్నం చేయడంతో ఉన్నతాధికారులు ఆయనను సస్పెండ్ చేశారు.


నారాయణ హైస్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే సర్టిఫికెట్లు అందుకుంటున్న విద్యార్థులు

నారాయణ హైస్కూల్‌లో గ్రాడ్యుయేషన్‌డే

హైదరాబాద్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఎస్‌ఆర్ నగర్‌లోని నారాయణ హైస్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే మంగళవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా ఏజీఎం శ్రీనివాసరెడ్డి, ఆర్ అండ్ డి శర్వాణిరెడ్డి, ప్రిన్సిపాల్ మెహరున్నీసా విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఆర్ఐ మాధవరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్‌లో ఉన్నత విద్యనభ్యసించి, గొప్ప స్థాయిలో ఎదిగి అందరికీ ఆదర్శప్రాయంగా నిలవాలన్నారు. హైస్కూల్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, ఫర్జానా, రష్మిక, అనిత తదితరులు పాల్గొన్నారు.


హనుమాన్ జయంతిని పురస్కరించుకొని తాడ్‌బండ్ దేవస్థానంలో భక్తులను ఆకట్టుకుంటున్న ప్రత్యేక అలంకరణలు


ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి, సువర్చలాదేవి


ప్యారడైజ్ వద్ద హనుమాన్ శోభాయాత్ర


భోలక్‌పూర్‌లోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలో మాజీ మంత్రి, సనత్‌నగర్ శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్ యాదవ్

వైభవంగా హనుమజ్జయంతి

జై శ్రీరామ్... జై జై శ్రీరామ్ నినాదాలతో హోరెత్తిన హనుమాన్ జయంతి ర్యాలీ

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం సికింద్రాబాద్, కంటోన్మెంట్ నియోజక వర్గాల పరిధిలోని పలు ఆలయాలతో పాటు తాడ్‌బండ్ వీరాంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈవో అంబుజా పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం లోపల రంగురంగుల పూలు వివిధ రకాల పండ్లతో ప్రత్యేకంగా అలంకరించారు. తాడ్‌బండ్ దేవస్థానంలోని వీరాంజనేయ స్వామిని దర్శించుకోవడానికి భక్తులు మంగళవారం తెల్లవారు జాము నుంచే క్యూలైన్లలో బారులుతీరారు. రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు స్వామివారిని దర్శించుకున్నారు. మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, దానం నాగేందర్, కాంగ్రెస్ నాయకుడు జంపనప్రతాప్, రాఘవరెడ్డి తదితరులు తాడ్‌బండ్ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. బోయినపల్లిలో వాడ వాడలా హనుమాన్ జయంతి వేడుకలు శక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. - బోయినపల్లి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి)

హనుమాన్ జయంతి సందర్భంగా బోయినపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని హస్మత్‌పేట్, ఓల్డ్ బోయినపల్లి, దుబాయ్ గేట్, మహాత్మనగర్, బాపూజీనగర్ ప్రాంతాలలో నిర్వహించిన శోభాయాత్ర వైభవంగా సాగింది. రామలక్ష్మణ జానకీ జై బోలో హనుమాన్‌కీ నినాదాలతో బోయినపల్లి హోరెత్తింది. బోయినపల్లి సీతారాంపురం, నందమూరినగర్, పుల్లారెడ్డి బంగ్లా దేవాలయంలో కొలువైన అభయాంజనేయస్వామికి పంచామృత అభిషేకంతో పాటు విశేష అలంకరణ, హారతి, పుష్పాభిషేకం, పంచామృతాభిషేకం చేశారు. హనుమాన్ జయంతి ర్యాలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బోయినపల్లి పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

బౌద్ధనగర్ : సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్‌లో మంగళవారం హనుమజ్జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. నామాలగుండు వీరాంజనేయస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. భారీ అభయాంజనేయస్వామి వారిని దర్శించుకుని పూజలుచేశారు. చిలకలగూడ బాలాంజనేయ స్వామి ఆలయం, సీతాఫల్‌మండి రామాలింగేశ్వరస్వామి ఆలయం, బౌద్ధనగర్ ఉమాచంద్రమౌళీశ్వర సీతారామాంజనేయస్వామి ఆలయంతోపాటు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు.


పద్మారావు గౌడ్‌తో యువజన సంఘం ప్రతినిధులు

రెజిమెంటల్‌బజార్ : సామూహికంగా నిర్వహించే అన్ని మతాల ఉత్సవాలను సహృద్భావ వాతావరణంలో నిర్వహించుకోవడం జంటనగరాల ప్రత్యేకత అని సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్ అన్నారు. మంగళవారం హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా మోండా మార్కెట్ టకార బస్తీలోని అశోక యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాలను పద్మారావుగౌడ్ ప్రారంభించారు. హనుమాన్ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక సంఘం కార్యదర్శి ధరంరాజ్ చౌదరి, రాజు సాగర్ తదితరులు పాల్గొన్నారు.


ఆదర్శ్‌నగర్‌లోని హనుమాన్ వ్యాయామశాలలో ప్రత్యేక పూజలు చేస్తున్న టీడీపీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జే.నర్సింగ్‌రావు తదితరులు


యాత్రలో ద్విచక్ర వాహనంపై యువకుడి విన్యాసం


వారాసిగూడ శివాజీ సోల్జర్స్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా వేడుకలు


బోయినపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వైష్ణవిదేవి ఆలయం నుంచి ప్రారంభమైన హనుమాన్ జయంతి ర్యాలీ


మైలార్‌గడ్డ మారుతీ వ్యాయామశాలలో ప్రత్యేక పూజలు చేస్తున్న బీజేపీ ప్రధానకార్యదర్శి మేకల సారంగపాణి, ఉపాధ్యక్షుడు రాచమల్ల కృష్ణమూర్తి


చిలకలగూడలో జరిగిన హనుమజ్జయంతి వేడుకల్లో ప్రత్యేక పూజలు చేసిన మాజీమేయర్ బండకార్తీకారెడ్డి


పాన్ బజార్‌లోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో శ్రీ సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న రాంగోపాల్‌పేట్ కార్పొరేటర్ చీర సుచిత్ర, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు


నామాలగుండులోని భారీ అభంజనేయ స్వామి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న కార్పొరేటర్‌సామల హేమ


మైలార్‌గడ్డ, ప్రగతి స్కూల్ వద్ద ప్రత్యేక పూజలు చేసిన మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత


సికింద్రాబాద్ కళాసీగూడలో అన్నదాన కార్యక్రమంలో సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ


ప్రసాదం పంపిణీ చేస్తున్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ పాలక మండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, జయలక్ష్మిగార్డెన్స్ అధినేత సామల రాఘవరెడ్డి

తిరుమల ఘాట్‌లో ఆగిన కారును ఢీకొన్న బస్సు

స్వల్పగాయాలతో బయటపడిన హైదరాబాద్ భక్తులు

తిరుమల, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): తిరుమల ఘాట్‌రోడ్డులో ఆగి ఉన్న కారును ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. హైదరాబాద్‌కు చెందిన ఓ కుటుంబం కారు(ఏపీ 39 డీజే 2708)లో మంగళవారం మధ్యాహ్నం అలిపిరి వద్ద తనిఖీలు పూర్తి కాగానే తిరుమలకు బయలుదేరారు. వినాయక ఆలయం దాటిన తర్వాత ఓ మలుపు వద్ద సాంకేతిక సమస్యతో కారు నిలిచిపోయింది. ఆ సమయంలోనే వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు (ఏపీ 03 జెడ్ 0187) కారును ఢీకొంది. దీంతో కారు రోడ్డుపై నుంచి ముందుకు దూసుకువెళ్లింది. కారులోని ఆరుగురు భక్తులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. కారు వెనక భాగం ధ్వంసమైంది. మరోవైపు ఆర్టీసీ బస్సు ముందు అద్దం పగిలిపోవడంతోపాటు ముందుభాగం స్వల్పంగా దెబ్బతిన్నది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేపటి నుంచి పరుచూరి రఘుబాబు స్మారక నాటక పోటీలు

రవీంద్రభారతి, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి):పరుచూరి రఘుబాబు స్మారక 34వ జాతీయస్థాయి నాటక, నాటికల పోటీలు ఈ నెల 25 నుంచి 27 వరకు రవీంద్రభారతిలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తొలిరోజు రాత(నాటిక), జేబు చెప్పిన ఉసులు, రైతేరాజు, బూడిద, నాటికలు ప్రదర్శించనున్నారు. రెండో రోజు విజ్ఞాన భారతం, అమృతహస్తం, భూగోళం, దారణం నాటికలు, మూడో రోజు జైజవాన్, జైకిసాన్, అనూహ్యం, కపిరాజు, కాపలా, నిశ్శబ్దమా నీ ఖరీదెంత నాటికలను ప్రదర్శించనున్నారు. ఈ నాటకోత్సవాలకు ప్రముఖనటుడు మురళీమోహన్, ఆర్.నారాయణమూర్తి, బి.గోపాల్, జీవితరాజశేఖర్, యండమూరి వీరేంద్రనాథ్, వి.ఎన్.ఆదిత్య పాల్గొంటారని పరుచూరి సోదరులు ఓ ప్రకటనలో తెలిపారు.

మీ డబ్బులు మాకొద్దు బాబోయ్..!

● కళాశాల యాజమాన్యాలతో జేఎన్‌టీయూ ఎఫ్‌ఎఫ్‌సీ అధికారులు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ కాలేజీల్లో ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ(ఎఫ్‌ఎఫ్‌సీ) తనిఖీల వ్యవహారం కొత్తమలుపు తిరిగింది. మొన్నటి వరకు తనిఖీల కోసం ప్రైవేట్ కాలేజీలకు వెళ్లిన కొందరు జేఎన్‌టీయూ అధికారులు పెద్దమొత్తంలో ముడుపులు డిమాండ్ చేశారు. తాజాగా "మీ డబ్బులు మాకొద్దు బాబోయ్" అంటూ.. ఆయా కాలేజీల యాజమాన్యాలకు ఓ నమస్కారం పెట్టి వెనుదిరుగుతున్నారు. ఈ మార్పు చూసి జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. తనిఖీల సమయంలో సొమ్ము తీసుకోకుండా నిలువరించిన జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు అఫిలియేషన్ ఇచ్చేటప్పుడు కూడా ఇదే పద్ధతిని పాటిస్తారో, లేదోనని కాలేజీల యాజమాన్యాలు సందేహం వ్యక్తం చేస్తున్నాయి. కాగా, తనిఖీ అధికారులపై ఎన్నికల అధికారులు కూడా నిఘా పెట్టారు.

విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవద్దు

● డాక్టర్ పరికిపండ్ల అశోక్

బౌద్ధనగర్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ పరీక్ష ఫలితాల దృష్ట్యా విద్యార్థులు ఎవ్వరు ఆత్మహత్యలు చేసుకోవద్దని ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్, సైకాలాజిస్ట్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం ఇంటర్ పరీక్షా ఫలితాలు విడుదల వెలువడుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని పరీక్ష ఫలితాలు తారుమారైనా, తాత్కాలిక ఫలితాలు వచ్చినా శాశ్వత జీవితానికి దూరం కావద్దని విద్యార్థులకు సూచించారు. మీ తొందరపాటు నిర్ణయాలతో తల్లితండ్రులకు ఆత్మఘోషను బహుమతిగా ఇవ్వొద్దన్నారు. తల్లితండ్రుల అత్యాశ, పక్కవారిని చూసి కంపారిజన్ చేయడం వంటి కారణాలతో తమకు తాము ఊహించుకుని అనుకున్న ఫలితాలు సాధించని క్రమంలో తాత్కాలిక ఆవేశానికి లోనై అత్మహత్యలకు పాల్పడే అవకాశముందని, తల్లితండ్రులు తమ పిల్లలను గమనిస్తూ ఉండాలని కోరారు. పది సంవత్సరాల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అత్మహత్యల నిరోధానికై నిరంతర కృషి చేస్తూ ఇప్పటి వరకు 28మంది నిండు ప్రాణాలను ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ద్వారా కాపాడామని డాక్టర్ అశోక్ తెలిపారు. మార్కులు తాత్కాలిక జీవితం, శాశ్వతమని, పరీక్షలు తప్పితే మళ్లీ రాసుకొని పాస్ కావచ్చునని, జీవితాన్ని కోల్పోతే మరల పొందలేమని, కావునా అత్మహత్య చేసుకోవద్దని ఆయన విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

రేపటి నుంచి మే 2 వరకు ఓపెన్ స్కూల్ పరీక్షలు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 25 నుంచి మే 2 వరకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టాస్) ఎస్‌ఎస్‌సీ, ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.రోహిణి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు రెండు విభాగాలకు చెందిన పరీక్షలుంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని ఆమె సూచించారు.

తేదీ	ఇంటర్(ఉదయం)	మధ్యాహ్నం	ఎస్ఎస్‌సీ (ఉదయం)	మధ్యాహ్నం
25-04-2024	తెలుగు/ఉర్దూ/హిందీ	అరబిక్	తెలుగు/కన్నడ/తమిళ్/మరాఠీ	సైకాలజీ
26-04-2024	ఇంగ్లీష్	సోషియాలజీ	ఇంగ్లీష్	ఇండియన్ కల్చర్, హెరిటేజ్
27-04-2024	పొలిటికల్ సైన్స్	కెమిస్ట్రీ/పెయింటింగ్	మ్యాథమెటిక్స్	బిజినెస్ స్టడీస్
29-04-2024	కామర్స్/బిజినెస్ స్టడీస్	ఫిజిక్స్/సైకాలజీ	సైన్స్ అండ్ టెక్నాలజీ	హిందీ
30-04-2024	హిస్టరీ	మ్యాథమెటిక్స్/జాగ్రఫీ	సోషల్ స్టడీస్	ఉర్దూ
01-05-2024	ఎకానామిక్స్/ మాస్‌కమ్యూనికేషన్స్	బయాలజీ/అకౌంటెన్సీ /హోమ్ సైన్స్	ఎకనామిక్స్	హోంసైన్స్
02-05-2024	ఆల్ ఒకేషనల్ సబ్జెక్ట్స్(థియరీ)	========	ఆల్ ఒకేషనల్ సబ్జెక్ట్స్ (థియరీ)	ఆల్ ఒకేషనల్ సబ్జెక్ట్స్ (ప్రాక్టికల్స్)

స్థాయికి మించిన విమర్శలు చేయడం సరికాదు

కొత్త సంజీవ రెడ్డి

మారేడుపల్లి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ బోర్డు మెంబర్ స్థాయికి మించిన వ్యాఖ్యలు రాష్ట్ర సీఎంపై చేయడం సరికాదని... పద్ధతి మార్చుకోవాలని కంటోన్మెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంగళవారం కార్ఖానాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్టీసీ మాజీ చైర్మన్ కొత్త సంజీవరెడ్డి, అయూబ్ ఖాన్, గజ్వేల్ భరత్‌లు హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సీఎంపై కంటోన్మెంట్ బోర్డు మెంబర్ జే.రామకృష్ణ చేసిన విమర్శలను వారు ఖండించారు. అవగాహన రహిత్యంతో మాట్లాడతున్నారని.... పద్ధతి మార్చుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కంటోన్మెంట్ బోర్డుకు రావలసిన టీపీటీ నిధులు వెంటనే మంజూరు చేశారన్న విషయాన్ని గుర్తు చేశారు. అదే విధంగా నాయకులు జమీల్, రాజేష్, ప్రవీణ్, నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.


దేవాలయంలో పూజలు చేస్తున్న పట్నం సునీత రెడ్డి

భూలక్ష్మమ్మ ఆలయంలో సునీతా మహేందర్ రెడ్డి పూజలు

తిరుమలగిరి ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : పౌర్ణమి సందర్భంగా మంగళవారం బొల్లారం డౌటన్ బజార్‌లోని భూలక్ష్మమ్మ ఆలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ నరసింహన్, యూత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అరవింద్‌ల ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం, అర్చనలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మల్కాజ్‌గిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసినట్లు చెప్పారు. అనంతరం ఆమెను ఆధునిక కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు. ప్రజలు తనకు ఎక్కడికి వెళ్లినా మంచి ఆదరణ ఇస్తూ స్వాగతం పలుకుతూ తప్పకుండా గెలిపిస్తామని హామీ ఇస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు తమ విజయానికి ముఖ్యంగా మహిళలు ఉచిత బస్సు సేవలను వినియోగించుకుంటున్నందుకు ఏడు నియోజకవర్గాల్లో ఉన్న మహిళలు తనకు ఓట్లు వేసి గెలిపించే వీలుందని గ్యాస్ 500 రూపాయలకు ఇవ్వటం, ఉచిత కరెంటు లాంటి పథకాలు తక్షణమే అమలు జరగటం వల్ల కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ లభిస్తుందని ఓటర్లు విశ్వసిస్తున్నట్లు ఆమె ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఆర్టీసీ చైర్మన్ సంజీవ రెడ్డి, మైనారిటీ సెల్ నాయకుడు ఆయూబ్ ఖాన్‌తో పాటు పూర్ణచందర్, జీవి బాల్‌రాజ్, రషీద్, హేమంత్, ఉదయ్, అక్రమ్, సజ్జాద్, జయంతి, ఉదయిని, విజయలక్ష్మి, పద్మ లు పాల్గొన్నారు.